క్లుప్తంగా

మధ్యస్థ లంక భూముల పరిశీలన



సిద్ధాంతం గోదావరి మధ్యస్థ లంక భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్

పెనుగొండ: మండలంలోని సిద్ధాంతం మధ్యస్థ లంకలోని లంకభూములను నరసాపురం ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబారీష్ బుధవారం పరిశీలించారు. సుమారు 25 ఎకరాలకు సంబంధించి సి క్లాస్ పట్టాలుగా ఉన్నాయని, వీటిని మార్పు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. త్వరలోనే వీటికి సంబంధించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. లంక భూముల్లో ఏఏ పంటలు పండిస్తున్నారో రైతులను వివరాలు అడిగారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.గురుమూర్తి రెడ్డి, ఆర్ఐ కిరణ్, వీఆర్ఓ ఏసుబాబు పాల్గొన్నారు.

లోపాలు లేకుండా సమగ్రంగా రీసర్వే

పోడూరు: మండలంలో వ్యవసాయ భూముల రీసర్వే పక్రియను ఎటువంటి లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించినట్లు స్థానిక తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు అన్నారు. వ్యవసాయ భూముల రీసర్వే పై జగన్నాథపురం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో రీసర్వే వివరాలను రెవిన్యూ సిబ్బంది రైతులకు చదివి వినిపించారు. ఈ వివరాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తహసీల్దార్ కృష్ణారావు రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడాల శిరీష చంటి, ఎంపీటీసీ సభ్యురాలు దిద్దే అఖిల, డిప్యూటీ తహసీల్దార్ డి.రాజేష్, ఆర్ఐ కె.రాంబాబు పాల్గొన్నారు.

గుంపర్రులో లక్ష బిల్వార్చన



గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న వేద పండితులు

యలమంచిలి: గుంపర్రు గ్రామంలోని శ్రీ సర్వమంగళ పార్వతీ సమేత గోకర్ణేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా బుధవారం లక్ష బిల్వార్చన ఘనంగా నిర్వహించారు. శైవాగమ పండితులు కాళ్లకూరి చంద్రమౌళిశర్మ బ్రహ్మత్వంలో పదిమంది వేద పండితులు భక్తులతో శాస్త్రోక్తంగా పూజ చేయించారు. ముందుగా మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షిణ, భూతబలిదానం చేశారు. అనంతరం భక్త దంపతులచే గణపతి పూజ, ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, గణపతి రుద్ర దుర్గా సూక్త నవగ్రహ హోమం, పూర్ణాహుతి, జ్యోతి లింగార్చన, శాంతి కల్యాణం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు కొమాళ్లపల్లి సూర్యనారాయణ, ఆలయ అధికారి గుమ్మలూరు లోకేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

పోడూరు: నేటి బాలలు రేపటి ఉత్తమ పౌరులు కావాలని జిన్నూరు ఏఎస్ఆర్ జెడ్పీ హైస్కూలు హెచ్ఎం సీహెచ్.శివజ్యోతి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా 2000–2001 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఖోఖో, వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో విజేతలకు బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం సుమారుగా రూ.25 వేల వ్యయంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మీసాల దానవెంకట నర్సింహులు, గెద్ద చంద్రశేఖర్, తాళాబత్తుల గాంధీ, తంగెళ్ల విష్ణు, మల్లుల దానయ్య, గుబ్బల శ్రీను, తానేటి ఏబేలు, పైల శ్రీహరి, కట్టా రఘు పాల్గొన్నారు.

నేడు పెనుమంట్ర మండల పరిషత్ సమావేశం

పెనుమంట్ర: పెనుమంట్ర మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ పి.పద్మజ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు.

పంచారామ క్షేత్రానికి రూ.28 వేల ఆదాయం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం గునుపూడిలో ఉన్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్దన స్వామివార్ల దేవస్థానానికి కార్తీక మాసోత్సవాల్లో భాగంగా 2 రోజుల్లో భక్తులు దర్శనం టికెట్ల ద్వారా రూ.9,500లు, పూజా రుసుం ద్వారా రూ.16,530లు, లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా రూ.2,265లు, విరాళాల ద్వారా రూ.125లు మొత్తం రూ.28,420లు ఆదాయం వచ్చినట్లు ఈవో డి.రామకృష్ణంరాజు తెలిపారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



పోడూరు: కవిటంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



నరసాపురం రూరల్: సీతారాంపురం నార్త్‌లో బ్రోచర్లను అందిస్తున్న నాయకులు



పెనుగొండ: ఆచంట మండలం కొడమంచిలి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



యలమంచిలి: చించినాడలో సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పోడూరు: మహిళల సంక్షేమానికి, రక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. కవిటం సచివాలయం-2 పరిధిలో బుధవారం గ్రామసర్పంచ్ చుట్టుగుళ్ల పూర్ణిమ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పిల్లి నాగన్న, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు సత్తి మురళీకృష్ణారెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల సత్యనారాయణరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉండాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని అన్నారు. మండలంలోని సరిపల్లి గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వెంకట్రావు, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకిలేటి ఆనందకుమార్ (మధు), దొంగ మురళీకృష్ణ, ఈదా సురేష్‌బాబు, గమిడి మధుబాబు, కడలి రాంబాబు, కేదాసు శోభనరావు, చినమిల్లి చందు, తిరుమాని కృష్ణంరాజు పాల్గొన్నారు.

సీతారామపురం నార్త్‌లో...

సీఎం జగన్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి సంక్షమ, అభివృద్ధిని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చారని నాయకులు పేర్కొన్నారు. మండలంలోని సీతారామపురం నార్త్ గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, దొంగ మోహనరావు, మాదాసు గోపాల కృష్ణ, సర్పంచ్‌లు పులపర్తి భ్రమరాంబ దేవి, దొండపాటి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్, వంగలపూడి ఏషయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మాదాసు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు కోరారు. చించినాడ గ్రామ సచివాలయం వద్ద బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ఆయన కోరారు. సమావేశం అనంతరం బుచ్చిరాజు సర్పంచ్ దంగేటి రాజమణి ఆధ్వర్యంలో గ్రామ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి నాయకులు ముదునూరి రంగరాజు, దబ్బా చిరంజీవి, నల్లి నరేష్, సిరాల సూరిబాబు, కఠారి నారాయణస్వామి, ముంగండ మణికంఠ, జిల్లెళ్ల చిట్టిబాబు, ఇందుకూరి కాశి, రేవూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: గత తెలుగుదేశ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుని పంచుకుతింటే, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పంచుతోందని పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అన్నారు. పెనుమంట్ర-2 పరిధిలోని బ్రాహ్మణచెర్వు సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మెయిన్‌రోడ్డులో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సత్తి వెంకటరెడ్డి, మండల కమిటీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, దాట్ల గోపాలకృష్ణంరాజు(చంటి) పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ అన్నారు. పట్టణంలోని 5వ సచివాలయంలో 11, 12వార్డులో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తాతాజీ పాల్గొని సంక్షేమ, అభివృద్ధి పథకాలను సూచించే ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు గాది ఆంజనేయులు, గుణ్ణం సురేష్, చెన్ను విజయ్, ఉనికెల శ్రీను, సోడదాసి రమేష్ బాబు, పైలా రాజేశ్వరి, నల్లి జయరాజు, మండెల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

పెనుగొండ: రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఎంతో ఉందని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. బుధవారం కొడమంచిలి రైతు కమ్యూనిటీ హాల్ వద్ద సచివాలయం-01 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించి సంక్షేమ డిజిటల్ బోర్డు ఆవిష్కరణ, వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహ ప్రసాద్, ఈఓపీఆర్డీ డి.మూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు యల్లమెల్లి బేబీ రాజేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు జక్కంశెట్టి చంటి, కొండేటి వరప్రసాద్, ఉప సర్పంచ్ ములగాడ వరప్రసాద్, దేవస్థానం చైర్మన్ బాలనాగు నరేష్, ఏఎంసీ డైరెక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాక సురేష్ పాల్గొన్నారు.

ఇలపర్రులో

పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నిర్వహించారు. గ్రామానికి సచివాలయం పరిధిలో అందిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి సంక్షేమ డిజిటల్ బోర్డు, పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఇలపర్రు సొసైటీ చైర్మన్ వేంద్ర వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పిల్లి దుర్గారావు, మాజీ చైర్మన్ వేగిరాజు శ్రీనివాసరాజు, పీతల మందులు, మాజీ సర్పంచ్ కేతా భీముడు, పాల్గొన్నారు.

కవిటంలో నేడు ఉచిత వైద్య శిబిరం

పోడూరు: మండలంలో కవిటం గ్రామంలో ముత్తూట్ ఎం.జార్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాటిమీద బేతేలు ప్రార్థనామందిరం ఆవరణలో గురువారం ఉదయం 6 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ శిబిరంలో సుగర్, బీపీ, గుండె, కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కవిటం పరిసర గ్రామాల ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భవిత కేంద్రం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

సాక్షి, భీమవరం: రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సమగ్ర శిక్ష ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం పట్టణంలోని గాలి రామయ్య మున్సిపల్ పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ట్యాబ్ వినియోగంపై భవిత కేంద్రాల ఐఈఆర్‌పిలు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లా సమగ్ర శిక్ష అదనపు సమన్వకర్త పి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అవసరమైన పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.26 లక్షల విలువైన 86 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, సమగ్రశిక్ష ఐఈ కో ఆర్డినేటర్ సీహెచ్ఎస్‌వీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన



నరసాపురం: గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న దృశ్యం



పోడూరు: జిన్నూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నరసాపురం: ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడు వై.నర్సింహరావు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నరసాపురం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన నర్సింహారావు మాట్లాడుతూ దేశంలో గొప్పగొప్ప వ్యక్తులు అందరూ పుస్తకాలు చదవడం ద్వారానే తమతమ జీవితాల్లో విజయాలు సాధించారని చెప్పారు. లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి మాట్లాడుతూ తమ గ్రంథాలయంలో 37800 పుస్తకాలు ఉన్నాయని చెప్పారు. గ్రంథాలయానికి 6600 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. అనంతరం ఎస్ఈబీ ఎస్సై ఆర్‌వీఎల్ నర్సింహారావు మదకద్రవ్యాలు, ఇతర మత్తు పదర్థాలకు అలవాటు పడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎన్ కళాశాల హెచ్ఆర్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, రంగినీడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని జిన్నూరు శ్రీ సీతారామరాజు విజ్ఞాన ప్రభా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దండు కృష్ణంరాజు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిన్నూరు గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు, గ్రంథపాలకురాలు బత్తుల జోగారత్నం, సీఆర్‌పీ కె.భారతి తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: ఓ మంచి పుస్తకం ఓ మంచి స్నేహితుడిని ఇస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి అన్నారు. బుధవారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 56వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జూలియా, అధ్యాపకురాళ్లు ప్రసన్న, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మార్టేరులో

పెనుమంట్ర: మార్టేరులోని మానవతా సంస్థ రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం బాలల దినోత్సవంతో ప్రారంభించిన ఈ వారోత్సవాలు రెండో రోజు కూడా నిర్వహించారు. బుధవారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభించి అనంతరం పాఠశాల విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్‌నిషేధం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో శ్రీవేణుగోపాల, బాసంతిదేవి బాలికోన్నత , అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, వివేకానంద, విద్యార్థి, సరస్వతి, విద్యాసంస్థలకు చెందిన 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను సర్పంచ్ మట్టా కుమారి ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, మానవతా పెనుమంట్రశాఖ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, చిర్ల శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసుల మురళీకృష్ణ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల రామారెడ్డి, గ్రంథాలయఅధికారి టీటీ శివకుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో గిఫ్ట్ స్కీమ్

నరసాపురం: నరసాపురం డిపో నుంచి ప్రయాణించే నాలుగు రూట్లలో గిఫ్ట్ స్కీమ్ ప్రవేశ పెట్టినట్టు డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి చెప్పారు. నరసాపురం నుంచి మచిలీపట్టణం, మత్స్యపురి మీదుగా భీమవరం, నిడదవోలు, దొడ్డిపట్ల రూట్లలో ఈ స్కీమ్ అమలు చేస్తున్నామని వివరించారు. ఈ రూట్లలో వెళ్లే ప్రయాణీకులు బస్సు దిగేటప్పుడు టికెట్ వెనుక తమ ఫోన్ నెంబర్ రాసి, బస్సు డ్రైవర్ సీటు వద్ద పెట్టిన బాక్స్‌లో వేయాలన్నారు. ప్రతి నెలా 1, 16 తేదీల్లో డ్రా తీసి విలువైన బహుమతులు అందిస్తామని చెప్పారు.

మాతాశిశు మరణాలు జరగకుండా చూడాలి



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో వి ప్రసాద్

నరసాపురం రూరల్: గర్భిణుల్లో రక్తహీనత, పోషణ లోపాన్ని నివారించి మాతా శిశు మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి వి ప్రసాద్ తెలిపారు. బుధవారం మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ముత్యాలపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ అమలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారి దినేష్, ఎంపీహెచ్ కేబీకే రమేష్‌రెడ్డి ఉన్నారు.

అయ్యప్పస్వామికి క్షీరాభిషేకం



పాలకొల్లు సెంట్రల్: కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో స్వామి వారికి 108 కలశాలతో క్షీరాభిషేకం చేశారు. బుధవారం ఉదయం దాశిరెడ్డి మురళి స్వామి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి అభిషేకం చేసి అయ్యప్ప, శివ మాలధారణలు ధరించిన స్వాములకు పాలతో కలశాలను అందజేశారు. అనంతరం మురళి స్వామి ఉత్సవ మూర్తిని శిరస్సున పెట్టుకుని 108 కలశాలతో క్షీరారామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మెయిన్ రోడ్డు మీదుగా అయ్యప్పస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామివారికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి ఓదూరి నాగనరసింహాయ్, మీసాల రాము, అడ్డాల రాంబాబు, దాశిరెడ్డి శ్రీను, ఉమ పాల్గొన్నారు.


పోలమూరులో

పెనుమంట్ర: మండలంలోని పోలమూరు గ్రామంలో శ్రీపట్టాభిరామస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీమణికంఠ అయ్యప్పపీఠం మాలధారులు బుధవారం అయ్యప్పస్వామిని రథంపై ఉంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గ్రామోత్సవంలో పితాని సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసనాగ వెంకట సత్యనారాయణ, రాధాకృష్ణ, సత్యనారాయణరాజు, శ్రీను పాల్గొన్నారు.

రూపాంతర దేవాలయం ప్రారంభం

భీమవరం (ప్రకాశంచౌక్): రూపాంతర దేవాలయం రాష్ట్రానికే తలమానికమని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. బుధవారం భీమవరంలో నూతనంగా నిర్మించిన రూపాంతర లూథరన్ దేవాలయాన్ని మోస్ట్ రెవరెండ్ డాక్టర్ కేఎఫ్ పరదేశి బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ పరదేశి బాబు మాట్లాడుతూ ఏఈఎల్‌సీకి రూపాంతర దేవాలయం ఒక కిరీటం అన్నారు. ఈ సందర్భంగా పీసీసీ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ రేమల్లి కమల్ రాజు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన ప్రేమ విందులో వేలాది మంది పాల్గొన్నారు. బిషప్ జిల్లా సినాడ్ రెవరెండ్ బి.ఆనంద్ కుమార్, ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రకు స్వాగతం



ప్రజా చైతన్య యాత్రకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: జగనన్న అభిమాన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రావూరి జయకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్న ప్రజా చైతన్య యాత్రకు బుధవారం పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు స్వాగతం పలికారు. సెప్టెంబర్ 23 నుంచి డిసెంబర్ 23 వరకు ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 4100 కిలోమీటర్లు ఆటోపై ప్రయాణిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు జయకుమార్ తెలిపారు. ప్రజాచైతన్య యాత్రకు స్వాగతం పలికినవారిలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉచ్చుల స్టాలిన్, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్, సురేష్, కుక్కల బాలచంద్రుడు, లంక చిరంజీవి ఉన్నారు.

యడ్ల తాతాజీ హౌస్ అరెస్ట్



దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

పాలకొల్లు అర్బన్: ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు టిడ్కో ఇళ్ల విషయంలో వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం టిడ్కో గృహ సముదాయం వద్ద నిర్వహించ తలపెట్టిన వాస్తవాల వద్దన సభకు వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమానికి అనుమతి లేదని సహకరించాలని కోరారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి దెందులూరు పార్టీ పరిశీలకులు యడ్ల తాతాజీ బయలుదేరబోతుండగా ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో చింతలపూడి పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, జెడ్పీటీసీలు నడపన గోవిందరాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, మండాల కన్వీనర్లు చందక సత్తిబాబు, విప్పర్తి ప్రభాకరరావు, పాతూరి బుచ్చిరాజు, పితాని చిన్న, మాజీ కన్వీనర్లు ఎం.మైఖేల్‌రాజు, కలిదిండి గణపతిరాజు, రావూరి కోటి మురళీకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాస్, కావలి శ్రీనివాసరావుతో పాటు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.